నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 శనివారం 18 మార్చి 2023



నేడు గట్టు తిమ్మారెడ్డి సంస్మరణ సభ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు. గట్టు తిమ్మారెడ్డి చనిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే. ఏకదశిన కర్మ శనివారం సంస్మరణ సభ బల్మూరు మండలం పోలిశెట్టిపల్లి గ్రామ ఎసీఆర్ పంక్షన్‌హాల్‌లో వద్ద ఉంటుందని నడిగడ్డ గ్రామ యువనేత గాలిగూటి భాస్కర్ ఒక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు యువకులు, ఉపాధ్యాయులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఫొటో మారినందుకు చింతిస్తున్నాం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్ నగర్ జిల్లా పేజీలో 'పేపర్ లీకేజీ మూలాలు అన్న శీర్షిక ప్రచురితమైన వార్తలో ఒక్క ఫోటోకు బదులు మరొకరి ఫొటో ప్రచురితం అయినది. అయినందుకు మేము చింతిస్తున్నాం. సాంకేతిక సమస్యల వల్ల ఈ పొరపాటు జరిగింది. ఈ పొరపాటును సరిదిద్దుకుంటున్నాము.

కాంగ్రెస్‌కు ఏమైంది..?

- ఓట్లు ఉన్నా సీట్లు సాధించుకోలేని దుస్థితి
- అధిష్టానం నుంచి రాని దిశానిర్దేశం
- ఆందోళనలో నాయకులు, కార్యకర్తలు



రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీపై ప్రజలు అసహనంగా ఉన్నారని అనేక సర్వేలు చెబుతున్నాయి. చిరు ప్రయత్నంతోనే ఉమ్మడి జిల్లాలో మెజార్టీ సీట్లు గెలువ పోవచ్చని రాజకీయ నాయకుల విశ్లేషణ. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేవిధంగా ఇరు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మేధావులు తెలిపారు. మత మౌఢ్యాన్ని నివారించడానికి లౌకిక పార్టీయే శరణ్యమని వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు అంటున్నారు. ఇంత సానుకూల వాతావరణం ఉన్నా... కాంగ్రెస్ అధిష్టానం నియోజక వర్గాలపై ఎందుకు ఫోకస్ పెట్టడం లేదోనని పలువురు చర్చించుకుంటున్నారు. నాటి రాజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు మొదలు కొని స్వరాష్ట్రం సాధించే వరకు జరిగిన ప్రతి ఉద్యమం ఉమ్మడి పాలమూరులోనే మొదలయ్యింది. చివరికి స్వరాష్ట్రాన్ని ప్రకటన చేయించడంలోనూ...కాంగ్రెస్ విజయం సాధించింది. క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్‌కు మంచి పట్టు ఉంది. ఓటర్లు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కాంగ్రెస్ అధిష్టానం మాత్రం ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మంచి చైతన్యం కల్గిన ఓటర్లు ఉన్నారు. ఇక్కడ సిఎంగా ఉన్న ఎంటిఆర్‌ను ఓడించిన చరిత్ర ఉంది. ప్రధానంగా ఉత్తమ పార్లమెంటేరియన్ ఎస్ జైపాల్‌రెడ్డి ఇక్కడ వాసే కావడం గొప్ప వరం. ఒకసారి ఎమ్మెల్యేగా వంశీచంద్‌రెడ్డి గెలిచారు. తర్వాత జరిగిన ఎన్నికలో ఓడిపోయి ఢిల్లీకి పరిమితమయ్యారు. ఇపుడు కాంగ్రెస్‌కు కల్వకుర్తిలో దిక్కు లేకుండా పోయింది. కాంగ్రెస్ వారసత్వం నుంచి ప్రముఖ ఎన్ఆర్ఐ ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పౌండేషన్ ద్వారా విస్తృత కార్యక్ర "మాలు నిర్వహిస్తున్నారు. విద్య, వైద్యం పేరుతో కోట్లు ఖర్చు చేసి పేదలను ఆదుకుంటున్నాడు. పేదల కోసం చేస్తున్న సేవలను చూసి ప్రజలు ఆకర్షితులై ముందుకు సాగుతున్నారు. ఇటువంటి వ్యక్తులు ఎన్నికలకు ఏదారి ముందుగానే నియోజకవర్గ బాధ్యతలు అప్పగిస్తే... గెలుపు సునాయసం అని కార్యకర్తలు, ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. జడ్చర్లలో సైతం ఉగినలటు దొరికే ఉంది. ఇక్కడి మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, అనిరుధ్‌రెడ్డి పోటా పోటీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో బీసీ సామాజికవర్గం అధి కంగా ఉంటారు. ఎర్రశేఖర్‌కు మంచి ప్రజా బలం ఉంది. అయితే కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి సమీప బంధువు అయిన అనిరుధ్‌రెడ్డి వెనక్కి తగ్గకపోతే ఈనియోజకవర్గం గెలుపు సమస్యగా మారుతోంది. ఇద్దరు కలిసి పనిచేస్తే.. కాంగ్రెస్ గెలుపు తథ్యం అంటున్నారు. నియోజవర్గ ప్రజలు. నాగర్‌కర్నూల్‌లోనూ... ఇదే పరిస్థితులున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి గట్టి పోటీ ఇవ్వాలంటే... ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి మద్దతు నాగం కు అవసరం. ఇక్కడ ఎమ్మెల్యేకు ఎమ్మెల్సీ మధ్య కుదురడం లేదు. ఇదే సమ యంలో నాగం కుమకళ్ల మధ్య చర్చలు సఫలం అయితే కాంగ్రెస్‌కు విజయా వకాశాలు ఉన్నాయి. అదిశగా అధిష్టానం చర్చించాల్సి ఉంది. కొల్లాపూర్‌ది అదే పరిస్థితి. ఇక్కడి నుండి సీనియర్ నాయకులు జగదీశ్వర్‌రావు యువనేత విసిసి కర్నార్తు రంగినేని అభిలాష్‌రావులు పోటీ పడుతున్నారు. అభిలాష్‌రావు అయితే నిత్యం ప్రజల మధ్య ఉంటూ.. ప్రభుత్వంపై విమర్శలు గుపిస్తున్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నారు. ఇతనికే అవకాశమిస్తే.. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిపై గెలుపు సునాయసం అంటున్నారు కొల్లాపూర్ ఓటర్లు. ఇక మహబూబ్‌నగర్‌లో మొదట నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తున్న సంజీవ్‌ముదిరాజ్, ఒబేదుల్లా కొత్వాల్, వినోద్‌కుమార్‌లు పోటీ పడుతున్నారు. ఇక్కడ బీసీ సామాజికవర్గం చూస్తే.. సంజీవ్ ముదిరాజ్‌కు మంచి పేరుంది. మక్తల్‌లో శ్రీహరి, నారాయణపేటలో శివకుమార్‌రెడ్డిలో పోటీ పడుతున్నారు. దేవరకద్ర నుంచి డీసీసీ అధ్యక్షులుగా ఉన్న జి మధుసూధన్‌రెడ్డికి టికెట్ ఇచ్చే అవకాశాలున్నాయి. ఇక్కడి నుండి మరోనేత ప్రదీప్‌గౌడ్ సైతం పోటీకి సిద్ధమౌతున్నారు. వనపర్తి నుంచి చిన్నారెడ్డి యువనేత శివసేనారెడ్డి పోటీ పడుతున్నారు.గద్వాల నుంచి పటేల్ ప్రభాకర్‌రెడ్డి, అలంపూర్ నుంచి సంపత్‌కుమార్‌లు రంగంలో ఉండే అవకాశాలున్నాయి.

అధిష్టానం నిర్ణయం కోసం ఎదురు చూపు

ఉమ్మడి జిల్లాలో అనేక నియోజకవర్గాలలో ఇంచార్జీలను నియమిస్తే. ..కాంగ్రెస్‌కు జీవం పోసినట్టవుతోంది. ముఖ్యంగా కల్వకుర్తి, కొల్లాపూర్, జడ్చర్లలో విస్తృతంగా సేవలు అందిస్తున్న వారికి అవకాశం ఇస్తే.. గెలుపు సునాయసం.కొల్లాపూర్ నుంచి యువనేత రంగినేని అభిలాష్‌రావు బాగా తిరుగుతున్నారు.జడ్చర్ల ఎర్రశేఖర్‌ను నియోజకవర్గాల బాధ్యులను నియమించి ప్రజలలో విశ్వాసం కల్పిస్తే...ఉమ్మడి జిల్లాలో మంచి ఫలితాలొస్తాయని పలువురు తెలిపారు.

'ప్రభుత్వ భూమిని కాపాడాలి'

నవతెలంగాణ- జడ్చర్ల



పట్టణంలోని 25 వ వార్డులో గల ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు శుక్రవారం మున్సి పల్ కమిషనర్ షేక్ మహమూద్ డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్, స్థానిక సిఐ రమేష్ బాబులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఇక్కడ చూసిన ఖాళీ స్థలాలను కబ్జాలు చేస్తున్నారని డీటీసీసీ లేఅవుట్ లో ఉన్న 10 శాతం భూములను కూడా వదలడం లేదని వారు ఆరోపించారు. 25వ వార్డులోని సర్వే నెంబర్ 275లో గల 10 శాతం ప్రభుత్వ స్థలాన్ని ఇటీవల కొందరు అన్యాక్రాంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండలంలోని కుర్వగూడ గ్రామ పంచాయతీకి చెందిన పురుగుల నర్సింహులు కూతురు శ్రీలత వివాహానికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో బోరి నర్సింలు, కర్నాకర్ గౌడ్, పోలేమని రమేష్, జింకల గోపాల్, చిన్నయ్య, రాజేష్ గౌడ్, చెక్కల రవికుమార్, సాకలి రఘునందన్, చెక్కల రామచందర్, ప్రశాంత్ గౌడ్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలో విద్యార్థుల ప్రతిభ

మహబూబ్ నగర్ : జడ్చర్ల



పట్టణంలో ఇటీవలే జరిగిన సౌతి ండియా ఓపెన్ కరాటే చాంపి యన్ షిప్ లో మున్సిపాలిటీ పరిధి లోని ఎదిర రెవెన్యూ వార్డుకు చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు సీనియర్ కరాటే మాస్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థులు తులసి (9వ తరగతి), అపర్ణ (9వ తరగతి), మేఘన(7వ తరగతి) పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు హేమచంద్రుడు, పీఈటీ మేరీపుష్ప, కరాటే మాస్టర్ సత్య నారాయణ అభి నంది చారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిం చాలని ఆకాంక్షించారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌వారు Kolla Sharada W/O Madhu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించిన కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా అభ్యంతరం గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 18-03-2023 నుండి 24-03-2023 వరకు మా ఆఫీసు నందు గాని లేదా మా క్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

House open plot an extent 410 sq.yards, in SY.No. 156/A Situated at Gattuthummen Village,Balmoor Mandal,Nagarkurnool Dist.,bounde d by.
East: Road, plot of saidulu
West: land of Manne Chinnaiah
North:Road, plot of Anjaneyulu
South:Road, plot of Vishnu

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

'మంచినీటి సమస్యను పరిష్కరించాలి'

జడ్చర్ల : పట్టణంలోని 5వ వార్డు నాగసాలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని ,మిషన్ భగీరథ నల్ల కలెక్షన్లను ఏర్పాటు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ షేక్ కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలె జగన్ మాట్లాడుతూ నాగసాల బడవ వార్డులో గల రెండు నెలలుగా కాలనీవాసులు మంచినీరు లేక చాలా ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయ కులు శివలీల, మండల కార్యదర్శి సాయిలు కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి పి నాగరాజు, బాలయ్య, పెద్ద చెన్నయ్య, శివ, బంగారమ్మ, సంధ్య, బాలమ్మ ఈశ్వరమ్మ, కురుమయ్య పాల్గొన్నారు.



'కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి'

మిడ్జిల్ : గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలందరి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని తీసు కొచ్చారని ప్రజలందరూ కూడా కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని వాడియాల గ్రామంలో కంటి వెలుగు పథకాన్ని మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలు కంటిచూపు కనపడక ఎంతో ఇబ్బందుల గురవుతున్నారని ప్రభుత్వము గుర్తించి గ్రామాలలోనే కంటి పరీక్షలు నిర్వహించడానికి కంటి వెలుగు పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయి లక్ష్మి, ఎంపీ ఓ అనురాధ, డాక్టర్ కృష్ణ కుమార్, వైద్య సిబ్బంది దేవమ్మ, నీలమ్మ, గీత, వార్డు మెంబర్ సుకుమార్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, ఆశా వర్కర్లు నర్మదా తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని నర్సింగ్ తండా గ్రామ పంచాయతీ ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన దేవల్లి సత్తయ్య కుమారి దేవల్లి గీత వివాహానికి10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారుడు సభపతి నర్సింహ, జిల్లా ఉపసర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి మొగిలి మహిపాల్, వర్డ్ సభ్యులు లక్ష్మయ్య, యాదయ్య, కేష్య, జంగయ్య, కొమ్ము చెన్నయ్య, జంగయ్య, శ్రీను నాయక్, చెన్నయ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



గండీడ్ : మండలంలోని వెన్నచెడ్ సాయిరాం ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వెన్నచెడ్ గ్రామానికి చెందిన గడ్డమీద చిన్న మల్లయ్య కుమారుని వివా హంలో ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వ దించి,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సల్కర్ పేట్ గ్రామానికి చెందిన కృష్ణయ్య నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్, పెంట్యా నాయక్, లక్ష్మీనారాయణ,రామ్ రెడ్డి,రామచెంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గెలుపు పై సంబురాలు

జడ్చర్ల :ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తపస్ ఉపాధ్యాయ సంఘం బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి గెలవడంతో పట్టణంలో బీజేపీ ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఉపాధ్యాయ సంఘం బీజేపీ పార్టీ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు తినిపించుకొని గెలుపును కొనియాడారు. కార్యక్రమంలో టిపీఎస్‌యు సంఘము ఉపాధ్యాయ నాయ కుడు బాబు నాయుడు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్యామల, నాగరాజు, వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు, నాయకులు అంజిబాబు జగదీష్, మధు రమేష్, సురేష్ ఉపాధ్యాయులు విద్యుత్ తదితరులు పాల్గొన్నారు

సూపర్ స్పెషాలిటీ వైద్యం స్థానికంగానే అందిస్తాం: మంత్రి



మహబూబ్ నగర్ : ఏదైనా అత్యవసర వైద్యం అవసరమైతే హైదరాబాద్ పరిగెత్తాల్సిన దుస్థితి నుంచి సీఎం కేసీఆర్ సహకారంతో నేడు స్థానికంగానే అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చేశామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, సాంస్కృతిక యువజన సర్వీసులు, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 42 మందికి రూ. 31.05 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగించారు. ఒకప్పుడు వైద్యం కోసం అవస్థలు పడిన చోట నుంచి నేడు మహబూబ్ నగర్ ను మెడికల్ హబ్ గా మార్చుకునే స్థాయికి ఎదగామన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు మహబూబ్ నగర్ అంటే ఎవరు పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదని... రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఆ పరిస్థితి పూర్తిగా మార్చి వేశామన్నారు. కరోనా సమయంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన జనరల్ హాస్పిటల్లో ఆక్సిజన్ ఉత్పత్తి చేసే విధంగా ప్లాంటు, నిల్వ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఐసీయూ పడకలు, అత్యవసర సేవలతో కరోనా రోగులకు అద్భుతమైన వైద్యం అందించినట్లు మంత్రి గుర్తు చేశారు. అన్ని రకాల వైద్య సేవలను జనరల్ హాస్పిటల్ కేరాఫ్ అడ్రస్ గా మారిందన్నారు. టీ హబ్ ద్వారా 50కి పైగా వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలో వైద్య సేవలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం ఏ స్థాయిలో అభివృద్ధి చెందాయో ప్రజలు ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవాలని కోరారు.క్యాన్సర్, గుండె మార్పిడి చికిత్సలు త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రస్తుతం రూ. 500 కోట్లతో పాత కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న 1000 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో క్యాన్సర్ స్క్రీనింగ్, గుండె మార్పిడి చికిత్సలు తదితర అత్యధిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ తరహా వైద్య సేవలు ప్రభుత్వం అందుతాయని మంత్రి తెలిపారు.త్వరలో అమర్ రాజా వంటి భారీ పరిశ్రమలు మహబూబ్ నగర్ లో ఏర్పాటు అవుతు న్నాయని తద్వారా స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తా యని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి మాజీ సూపరి ంటెండెంట్ డా. శ్యామ్యూల్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ, వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలివ్వాలి : సీఐటీయూ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలో పనిచేస్తున్న ఐకేపీ, వీవోఏలకు కనీసం 26 వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకేపీ ఉద్యోగుల సంఘం, సీఐటీయూ తెలం గాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి 16 ,17, 18 తేదీల్లో టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చారు.రెండో శుక్రవారం టీటీడీ కళ్యాణ మండపం ముందు టెంట్ వేసుకొని సమ్మె శిబిరం ప్రారంభమైంది.సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ ప్రారంభిస్తూ ఐకేపీ, వీవోఏలను 'సెర్ప్' ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు రూ. 26వేలు అమలుచేయాలని కోరారు.సెర్పు నుండి ఐడి కార్డులు గుర్తింపు కార్డులు, డ్రెస్సులు ఇవ్వాలన్నారు.ఆన్‌లైన్ పద్ధతిని ఉపసంహ రించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలను స్వయం సమృద్ధిగా ఎదగడానికి, ఆర్థిక తోడుపాటుగా బ్యాంకుల నుండి రుణాలు ఇప్పిస్తూ తిరిగి రుణా లను కట్టిస్తూ,మహిళ సంఘాలను నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న ఐకేపి వివో ఏ ఉద్యోగులను ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని ఆయన విమర్శించారు. అనంతరం వివో ఏలు రెండు గ్రూపులుగా ఏర్పడి షాప్ లు షాప్ జోల పట్టుకుని బిక్షాటన కార్యక్రమము నిర్వహించారు.సమ్మె శిబిరానికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ద గాలెన్నా సందర్శించి మద్దతుగా మాట్లాడుతూ అభివృద్ధి అంటే పే ఓవర్లు, రోడ్లు ,పెద్ద పెద్ద భవనాలు కావని ప్రజలకు అవసరమైన కనీస వేతనాలు ఉద్యోగ భద్రత ,వైద్యం ముఖ్యమన్నారు.తెలంగాణ ఐకేపి వివో ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంజుల, రమేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో 10,000వేలు ఇస్తామని ప్రభుత్వం మోసం చేసిందని కేవలం రూ 3900 వేతనం ఇస్తూ శ్రమ దోపిడీకి పాల్పడు తుందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుగా వర్ణా బేగం, కృష్ణ, కే అంజనేయులు ,భీమయ్య, రమేష్, సంతోష్ ,సునీత, వెంకటయ్య, సరిత, దేవమణి తిరుపతమ్మ ,అలివేలు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌వారు Cheerla Sujatha W/0 Cheerla Ramchandraiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించిన కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా అభ్యంతరం గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 18-03-2023 నుండి 24-03-2023 వరకు మా ఆఫీసు నందు గాని లేదా మా క్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House No.1-2/A,extent 285.27 Sq.yards,RCC roof plinth area 760 sq. fts.,Situated at Kothapet village,pangal Mandal,Wanaparthy Dist.,bounded by.
East: House of Bheemaraj
West: lHouse of A.Dharmaraju
North:Road
South:House of B.Bhagawanthu

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌వారు Yadagiri Srinivasulu W/0 Yadagiri Narsimha, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించిన కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా అభ్యంతరం గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 18-03-2023 నుండి 24-03-2023 వరకు మా ఆఫీసు నందు గాని లేదా మా క్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House open plot No.75,extent 100 sq.yards,in sy.No.32,33,49A1,49A2,50A,50E,50U,51,51A2,51AA1,51U1,62A A,&81,Lakshmi Garden City phase-IV",Situated at Kamsanpally village,Farooqnagar Mandal,R.R.Dist,bounded by.
East: plot no. 142
West: 40 ft road
North:plot no. 176
South:plot no. 174

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

'అందరి సహకారంతో మండలాభివృద్ధికి కృషి'



నవ తెలంగాణ- మిడ్జిల్

ప్రజల మరియు అధికారుల అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఇంచార్జీ ఎంపీపీ తిరుపతమ్మ రవి గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని ఎంపీడీవో సమా వేశం మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాలలో ఉన్న సమస్య లను అధికారులు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లక్ష్మి ఉప తాసీల్దార్ గిరిధర్‌రెడ్డి ఎంపీ ఓ అనురాధ, ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్ ,రాజిరెడ్డి, మండల శాఖ అధికారులు , డాక్టర్ మణి ప్రియ , శ్రావణి, వ్యవసాయ అధికారి సిద్ధార్థ, పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత : సర్పంచ్

మిడ్జిల్ : కేసీఆర్ విద్యా వైద్యానికి ఎంతో ప్రాధాన్య తీసుకు న్నారని సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన యాదయ్యకు సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి 54 వేల రూపాయల చెక్కును ఆయన భార్య మల్లమ్మకు మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుపేదలకు వైద్యానికి ఎంతో ప్రాధాన్యతనిస్తుందని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న ప్రభుత్వమే ఖర్చులు భరిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బడులను బలోపేతం చేయడానికి ఎన్నో నిధులు కేటాయించారని విద్యా వైద్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత స్తుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్, జగన్ గౌడ్ ,భాస్కరాచారి, బరిగల రవీందర్, శంకరయ్య పాల్గొన్నారు.



పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌వారు MD.Imran S/o MD. Abdul Hameed, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించిన కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా అభ్యంతరం గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 15-03-2023 నుండి 21-03-2023 వరకు మా ఆఫీసు నందు గాని లేదా మా క్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Schcdule -A
plot No.16 an extent of 80 sq.yards in sy.no.233/A,233,situated within the limits of Naganool village,Nagarkurnool Mandal & Dist,bounded by.
East: 30 ft Road
West: Nagarkurnool To Naganool Road
North:plot No.15
South:plot No.17
Schcdule -B
Residential House plot No.16,extent 142 sq.yards,in sy.no.104/E1/1, Situated at Naganool Village,Nagarkurnool Municipality, bounded by.
East: 25 ft Road
West: plot No.11
North:plot No.15
South:plot No.17

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నేను మహ్మద్ పర్వీనుల్లా తండ్రి మహ్మద్ ఖలీముల్లా, వయస్సు: 38సం.వృత్తి: వ్యాపారము, నివాసము: న్యూ టౌన్,మహ బూబ్‌నగర్ జిల్లా సెల్:9515907824. మాయొక్క ఉమ్మడి కుటుంబ ఆస్తి అమ్మి క్రింద 'పే ర్కొన్న షాపు కట్టగా మా యొక్క అన్న పేరు మీద మహ్మద్ నసీరుల్లా తండ్రి మహ్మద్ ఖలీముల్లా,వయస్సు:53 సం,ఇంటి నెం. 1-5-98/2/1, న్యూటౌన్,మహబూబ్‌నగర్ కొన్నాడు.కుటుంబ ఆస్తి సర్వే నెం.434/2/ఎ2 & 436/2/4,షాపు నెం.11,12,13,16 సంతోష్‌నగర్ కాలనీ,వైద్యశ్యామల్ ఏరియా,ఎనుగొండ శివారు. మహ బూబ్‌నగర్ జిల్లాలో కలదు.పైన పేర్కొన్న షాపు ఇప్పుడు లో ఉమ్మడి కుటుంబ ఆస్తి అమ్మి పైన పేర్కొన్నా మా అన్న పేరు మీద కొనుగోలు చేసినాము.

మా అన్న మాకు భాగం ఇవ్వకుండా వేరే వాళ్లకు అమ్ముటానికి ప్రయత్నం మరియు బైరిలో పెంచి చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కావున ఈ పైన పేర్కొన్న షాపు ఎవ్వరు కొనుగోలు చేస్తారో వాళ్లే బాధ్యత. మేము సివిల్‌లో కు వేయబోతున్నాము.

ఇట్లు
సయ్యద్ నూరోద్దీన్,
మహ్మద్ సమీయుల్లా
అడ్వకేట్,
ఇంటి నెం.1-10-38,
షాషాబ్‌గుట్ట,
మహబూబ్‌నగర్
సెల్:9989358256.

భార్య ఆత్మహత్య కేసులో భర్తకు రెండేళ్ల జైలు

నవ తెలంగాణ- మిడ్జిల్

భార్య ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటనలో భర్తకు రెండేళ్ల జైలు శిక్ష వెయ్యి 1000 రూపాయల శుక్రవారం. జిల్లా అదనపు సెషన్స్ కోర్టు జడ్జి పద్మవతి, జరి మన విధించినట్టు ఎస్సై రాంలాల్ నాయక్ తెలిపారు. ఎస్సై కథనంగా ప్రకారం, మిడ్జిల్ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన మల్లిగారి రాములమ్మ (35) , 01-10-2018 లో తన ఇంటి వద్ద ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసింది. దీనితో బాదితురాలిని 108 సహాయంతో చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 3-10- 2018 రోజున జిల్లా ఆస్పత్రిలో మృతి చెందింది ఈ ఘటనపై మృతురాలి భర్త సేనయ్య 40 పిర్యాదు మేరకు అప్పటి ఎస్సై రవి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతురాలు రాములమ్మకు పిల్లలు పుట్టకపోవడంతో తరచూ భర్త సేనయ్య భార్య రాములమ్మతో గొడవ పడుతూ కొట్టేవాడని మానసికంగా శారీరకంగా హింసించడంతోనే భర్త సేనయ్య వేధింపులు భరించలేకనే రాములమ్మ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు విచారణ తేలడంతో సాక్ష్యదారులతో సహా జిల్లా కోర్టులో ప్రవేశపెట్టడంతో జిల్లా అదనపు సెషన్స్ జిల్లా కోర్టు జడ్జి పద్మవతి భార్య ఆత్మహత్య చేసుకొని మృతి చెందడానికి కారణమైన భర్త సేనయ్యకు రెండేళ్ల జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించినట్టు మిడ్జిల్ ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు. నిందితుడికి శిక్ష పడే విధంగా తమ విధులు సక్రమంగా నిర్వహించిన న్యాయవాది ఏపిపి చంద్రశేఖర్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ నాను నాయక్ లను జిల్లా అదన సేషన్స్ జడ్జి పద్మావతి ప్రత్యేకంగా అభినందించినట్లు ఎస్సై తెలిపారు.



'కంటివెలుగు' పేదల కళ్లల్లో ఆనందం : ఇన్‌చార్జి కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి కంటివెలుగు కార్యక్రమం పేదల కళ్లల్లో ఆనందం నింపుతున్నదని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని 23వ వార్డులోని కంటివెలుగు శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. 18 ఏళ్ళ పైబడితంతంతంతం0న ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించు కోవాలన్నారు. అవసరమైన వారికీ అద్దాలు, శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా నిర్మించే భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ నెలాఖరు నాటికీ పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.పౌష్టికాహార పంపిణీ తదితర వివరాలను అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసు కున్నారు. ఎ.ఓ. సాయినాథ్ రెడ్డి, అధికారులు, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఉప ప్రధాని, దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రాం విగ్రహం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. గత పాలకులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఇంతవరకు అది అమలుకు నోచుకోలేదన్నారు. నాయకులు స్పందించి భవనాన్ని నిర్మించి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లాకేంద్రంలో జగ్జీవన్‌రాం విగ్ర హం ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించి తీర్మానం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు .

అక్రమార్కులను శిక్షించాలి

- అఖిల పక్ష ఐక్యవేదిక



వనపర్తి : వేలాది విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌కు పాల్పడిన అక్రమార్కులను శిక్షించాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ అకాడమీలో గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు, నిరుద్యోగుల విన్నపం మేరకు అఖిలపక్ష ఐక్యవేదిక వారితో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగిన మైకంలో ఒక్క అమ్మాయిని రేప్ చేసిన వాడిని ఎన్కౌంటర్ చేసిన ప్రభుత్వం,వేలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న అక్రమార్కులను, అధికారులను ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. గతకొన్ని రోజులుగా గ్రూప్స్, బీ ఈడీ, ఎయిడెడ్ అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్న టీఎస్‌పీఎస్సీ అధికా రులు, అక్రమార్క ఉద్యోగులను అరెస్టు చేయాలన్నారు. గత కొన్నేళ్లుగా ఉద్యో గాలు లేక, కోచింగ్ సెంటర్లకు డబ్బులు ఖర్చు పెడుతూ నానా ఇబ్బందులు పడుతూ..ఉద్యోగాలు సంపాదించాలనే ఉద్దేశంతో కష్టప డుతున్న విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. తక్షణమే ప్రభు త్వం స్పందించి పేపర్ లీక్‌కు కారణమైన వారిని శిక్షించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. త్వరగా ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ నాయకుడు మెంటేపల్లి రాములు, ఉద్యమ నాయకుడు గండు శివ, దళితుల సంఘం నాయకుడునారాయణ, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్,పెన్నులు అందజేత



వనపర్తి రూరల్ : క్లాస్మేట్ క్లబ్ జనరల్ సెక్రటరీ కే. రామకృష్ణ న్యాయవాది వర్తక సంఘం అధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా వనపర్తి జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాయబోయే 127 విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి క్లాస్మేట్ క్లబ్ జిల్లా అధ్యక్షులు ,మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన పాలిసెట్లు మంచిర్యాకులు పొందిన వారికి సంవత్సరానికి రూ.10000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. కే. రామకృష్ణ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తారాబాయి , కొత్త రాధిక, పుట్టపాకల మ హేష్ ,ఉపాధ్యాయుడు రమణయ్య, జిల్లా మహిళా కార్యదర్శి జే సరస్వతి, క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధులు నూర్జహాన్ , చెన్నపద్మ ,వర్తక సంగం నాయకులు విష్ణు, శీను, వెంకటేష్, బాలచంద్రుడు, వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ మారం గోవిందు, గుప్తా ,టీఆర్ఎస్ క్రమశిక్షణ కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్ ,సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గెలుపుపై సంబురాలు



ఆత్మకూరు : పట్టణంలోని గాంధీ చౌక్‌లో టీచర్స్ ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డి విజయం సాధించడంపై ఆ పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచి , బాణసంచ కాల్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆత్మకూరు, అమరచింత తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా ,మండలాల బాధ్యులు పాల్గొని మిఠా యిలు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మం డలం అధ్యక్షుడు వగ్గు ఉమా శంకర్ ,ప్రధాన కార్యదర్శి నారాయణ ,అమరచింత అధ్యక్షుడు కోట్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఒగ్గు రమేష్, జిల్లా బాధ్యులు టీ వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు కేజీ విజయభాస్కర్ రెడ్డి, శాంతన్న, వెంకటన్న , మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రకళకు ఉత్తమ అవార్డు



నవ తెలంగాణ - ఊట్కూర్

అడిషనల్ డీజీపీ సందీప్ శాండిల్య చేతుల మీదుగా ఉత్తమ రిసెప్షన్ ఆఫీసర్‌గా అవార్డు అందుకున్న ఊట్కూరు పోలీస్ స్టేషన్ రిసెప్షన్ అధికారి చంద్రకళ అని ఇన్‌చార్జి ఎస్ఐ అఫ్జల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులో తెలంగాణ పోలీస్ అకాడమీ జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్రంలో పలు పోలీస్ స్టేషన్లలో ఉత్తమ సేవలందిస్తున్న 75 రిసెప్షన్ ఆఫీసర్లకు ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ అవార్డులో భాగంగా తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ సందీప్ శాండిల్య చేతుల మీదుగా ఉత్తమ రిసెప్షన్ వర్టికల్ ఆఫీసర్ 2023 గాను ఊట్కూరు పోలీస్ కానిస్టేబుల్ చంద్రకళ అవార్డు అందుకున్నారు.ఉత్తమ అవార్డు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదిదారుని రిసీవ్ చేసుకోవడంలో, వాళ్లకి సలహాలు సూచనలు ఇవ్వడంలోను, స్నేహపూర్వక పోలీసింగ్, ఆన్లైన్ వర్క్ పెండింగ్ లేకుండా చూడటంలో తదితర పనులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినందుకు అవార్డు అందుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాములు నాయక్, శ్రీనునాయక్, రాజునాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరా(ఆ)శా..!

- చాలిచాలనీ వేతనం
- పెరిగిన పని భారం
- అప్పులు చేయాల్సిన దుస్థితి
- దినస్థితిలో ఆశా కార్యకర్తలు
- ఆదుకోవాలని ఆశాల వేడుకోలు



పానగల్ : ఆశా కార్యకర్తల సేవలు గుర్తించి రెగ్యులరైజేషన్ చేస్తా మని.. కోవిడ్ సమయంలో మీ సేవలు మర్చిపోలేనివి అని గొప్పలు చెప్పిన ప్రభు త్వం ప్రస్తుతం అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. ప్రతి పనికి ఆశా కార్యకర్తలే ముందుంటున్నా పరిస్థితి. ఆశాకార్యకర్తలను రెగ్యులరైజేషన్ చేసి ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తిస్తామన్న ప్రభుత్వం తీరా పని భారాన్ని పెంచి పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని ఆశాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని భారాన్ని తగ్గించాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయం.ఎంతోమంది ఆశా కార్యకర్తలు పని భారం పెరుగడంతో ఒత్తడికి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు లేకపోలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పలుమార్లు ఆందోళనలు, నిరసనలు తెలిపిన ఫలితం లేకపోయింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. వైద్య సిబ్బంది చేసే పనులను ఆశా కార్యకర్తలతో చేయించుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. పని భారాన్ని పెంచిన ప్పటికీ అందుకు తగిన వేతనం ఇవ్వాలని వైద్య అధికారులు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందించినప్పటికీ ప్రభుత్వం స్పందించ కపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడంలేదని వాపో యారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వే తనంఅందించకపోవడంతో నెలకు రూ. 5000వేలకు పైగా అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు ఆశా కార్యకర్తలు పేర్కొంటున్నారు. కోవిడ్ సమయంలో రాత్రిం బవళ్లు సేవలు అందిస్తే.. ప్రభుత్వం ఆశా కార్యకర్తల సే వలు మరువలేనివని ఎంతో గొప్పగా చెప్పుకుంటూ వచ్చాయి. తీరా చూస్తే పని భారాన్ని పెంచి రూ. 9000 వేలు అందించి చేతులు దులుపుకున్నది. ప్రభుత్వ రోజువారి కూలి రూ.310 ఇస్తూ.. 10 గంటలు పనులు చేయించుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఆశా కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం అందించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజకీయ, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కోరుతున్నారు.





కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారిలు

నవతెలంగాణ - వనపర్తి



కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట అంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారిలు డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రేవల్లి, గోపాల్ పేట మండలాల కేంద్రాల్లో మండల సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు సీఐటీయూ నాయకులు అరుణ, విజయమ్మ అధ్యక్షతన మండల సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారిలు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ధనవంతులు, కార్పొరేట్ సంస్థలకు టాక్స్ మాఫీ చేస్తుందని, సంపన్నులకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు. ఇటీవల కేంద్ర బడ్జెట్లో రూ.12 లక్షల కోట్లు మాఫీ చేసిందని గుర్తుచేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రూ. 11 లక్షల కోట్లు కార్పొరేట్ టాక్స్ మాఫీ చేసిందని, పేదలపై పెను భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుం దన్నారు. గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధర, పెట్టుబడి ఖర్చులు పోను 50 శాతం అదనంగా మద్దతు ధరకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పట్టణాలకు ఉపాధి హామీ విస్తరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు, వీఆర్ఏలు ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, రేవల్లి మండల నాయకులు రామస్వామి మల్లేష్, రాములు పద్మ సునందలు, గోపాల్ పేట మండల అంగన్వాడీలు , ఆశ వర్కర్లు ఊర్మిళ, నీలావతి, అరుణ, అలివేల తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఆరోగ్యంగా ఉండాలని..

ప్రత్యేక ప్రార్థనలు



వనపర్తిరూరల్ : వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స చేసుకొని ట్రీట్మెంట్ తీసుకుంటున్న మంత్రి ఆరోగ్యంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు కడపలోని అమీన్ పీర్ దర్గాలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మున్సిపల్ కో ఆప్షన్ గులాం ఖాదర్ ఖాన్ , మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ జోహైబ్, ఏకే పాషా తదితరులు పాల్గొన్నారు.

లాంగ్ టెన్నిస్‌లో ప్రతిభ



ఆత్మకూరు : అమరచింత మండలంలోని సింగంపేట గ్రామానికి చెందిన రాము తెలంగాణ ట్రాన్స్కో డిస్కాంలు నిర్వహించిన ఓపెన్ సింగిల్స్, ఓపెన్ డబుల్స్ టీం చాంపియన్షిప్ ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్‌లో తను విజయం సాధించినట్లు రాము పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ ఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌రఘుమా రెడ్డి అభినందించినట్లు పేర్కొన్నారు. తను విద్యుత్‌శాఖలో హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

దోలహారణంలో కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని దేవరపల్లిలో పీ. గుప్తేశ్వర్ గౌడ్ కుమారుడి దోలహరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు , అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు ,అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, దేవరపల్లి గ్రామ అధ్యక్షులు గోవర్ధన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్యాం కుమార్ ,సతీష్ ,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమికి ఆహ్వానం



ఆత్మకూరు : శ్రీరామ నవమి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచందును అమరచింత అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆహ్వానం పకలింది. శుక్రవారం ఆయన్ని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ కార్యదర్శి మనోహర్ , రాజు , స్వామి, రామాలయ కమిటీ అధ్యక్షులు తాటికొండ రమేష్, జానకి ,నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టుకు ఖండన



వనపర్తి రూరల్ : గ్రూప్ 1 పేపర్ లీక్ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఆమరణ నిరాహార చేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ దీక్షను భగ్నం చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు చెన్నా రాములు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో గాడి తప్పిన పరిపాలన, అసమర్థతతో అక్రమార్కుల ద్వారా పేపర్ లీక్ అయిందని, ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలని అన్నారు. నోటిఫికేషన్లు వేసినప్పటి నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు రాత్రి పగలు కష్టపడి కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొంది వేలాది రూపాయలు అప్పులు తెచ్చి ఎన్నెన్నో అవస్థల పాలయి పరీక్షలకు సన్నద్ధమైతే.. నిరుద్యోగుల కంట్లో కారం కొట్టి లక్షలకు పరీక్ష పత్రాన్ని అంగడిసరుకులాగా అమ్మకానికి పెట్టిన అవినీతి ప్రభుత్వంగా మరోసారి నిరూపించుకుందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా భవిష్యత్‌లో జరగబోయే పరీక్షలకైనా కట్టుదిట్టంగా చర్యలు తీసుకొని పకడ్బందీగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిరంజీవి , బీవీఎఫ్ జిల్లా కో కన్వీనర్ సుభాష్ చంద్ర , గోపాల్పేట మండల ఇన్‌చార్జి కాటిక కురుమయ్య, మండల అధ్యక్షుడు వంశీకృష్ణ , నాయకులు గంధం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి : బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టును కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ ముని స్వామి శనివారం తీవ్రంగా ఖండించారు. 30 లక్షల మంది నిరుద్యోగ యు వత కోసం రాజ్యాంగ బద్ధంగా తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసి అక్రమంగా అరెస్టు చేసిన అహంకార పూరిత ప్రభుత్వ నియంత వైఖరిని తప్పుబట్టారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షను వెంటనే రద్దు చేసి, టీఎస్ పీ ఎస్ సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామా చేయాలని అన్నారు. పేపర్ లీక్‌కు కారణమైన వ్యక్తులపై సీబీఐ విచారణ చేయా లన్నారు. పేపర్ లీక్‌పై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసె ంబ్లీ కార్యదర్శి బొల్లి కురుమయ్య, చిన్నంబాయి మండల అధ్యక్షుడు దేవని రాజు, మండల ఉపాధ్యక్షుడు భక్కి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బండారు వెంకటేష్, మండల కార్యదర్శి డిఎస్ కృష్ణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన రావుల

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన టీడీపీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాములు మనవరాలి వివాహానికి వనపర్తి జిల్లా మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి మౌనిక విశాల్ లను అక్షింతలు వేసి వారి జంటను ఆశీర్వదించారు. వివాహం రంగారెడ్డి జిల్లా అల్మా స్గూడ చప్పిడి అడవి రెడ్డి గార్డెన్లో జరిగింది. కార్యక్రమంలో నాయకులు అచ్యుత రా మారావు సుధాకర్ నాయుడు మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటయ్య యాదవ్ సందెపొగు రాజశేఖర్ ,పోతులపల్లి యాదయ్య సాగర్, అచ్చంపేట నియోజ కవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ డాక్టర్ టి మోపతయ్య, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసి యేషన్ సభ్యులు గౌస్, నందిమల్ల రమేష్, ఏర్పుల రవి యాదవ్, గోపాలకృష్ణ ,మహమ్మద్ ,దస్తగిరి,ఆవుల శ్రీనివాసులు, ఎంబాలునాయుడు, కాగితాల లచ్చన్న పాల్గొన్నారు.



మామిడి రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్



నవ తెలంగాణ- కోడేరు

మామిడి తోటలు సాగుచేసిన రైతులను తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తాసిల్దార్ మల్లికార్జున రావుకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ.. జిల్లాలో మామిడితోటలు విస్తారంగా ఉన్నాయని కొల్లాపూర్ తాలూకాలోని మండలాలలో దాదాపుగా 22వేల ఎకరాలపై మామితోటలు ఉన్నాయని మామిడితోట రైతులు దాదాపుగా ఎకరాకు 30000 వేల చొప్పున పెట్టుబడి పెట్టారని సీజన్లో పూత బాగా వచ్చిన సందర్భంలో వైరస్‌తో తెగుళ్లతో పూతలు మొత్తం రాలిపోయాయని జనవరి ఫిబ్రవరి మాసంలో పిందెలు సైతం సగానికి పైగా రాలిపోయాయని అక్కడక్కడ మిగిలి ఉన్న మామిడికాయలు గురువారం రాత్రి జిల్లాలో కురిసిన ఈదురు గాలులు భారీ వర్షంతో ఉన్నటువంటి మామిడికాయలు మొత్తం నేలరాలి మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు సర్వే నిర్వ హించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా మామిడి రైతులను సమీకరించి కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, బుచ్చిరెడ్డి, గోపాల్ రైతులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి



నవ తెలంగాణ -కందనూలు

ఐకేపీ, వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత అన్నారు. శుక్రవారం తెల ంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ, వీవోఏలా 72గంటల సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐకేపీ, వీవోఏలు భిక్షాటన చేపట్టి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. ఐకేపీ, వీవోఏలకు ఉద్యోగ భద్రత లేదని, పెరుగుతున్న నిత్యవసరాల ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రత్యేక సెలవు దినాలు కేటాయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వీవోఏల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, రామస్వామి, సుమతి జులేఖ, మల్లేష్, శశికళ, కురు మయ్య, వెంకటయ్య, లక్ష్మయ్య, దేవయ్య పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై కేసునమోదు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రతి నెలా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని డీలర్ పేదల కడుపు కొడుతూ ప్రతినెల వచ్చిన కోట నుంచి బియ్యాన్ని ఇవ్వకుండా ఉన్న డీలర్‌పై విసిగి చెందిన గ్రామస్తులు సంబంధిత ఇన్ఫోర్స్మెంట్ డీటీ రవికుమార్‌కు సమాచారం ఇచ్చారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధిలోని ఐనోలులో డీలర్‌గా పనిచేస్తున్న మనెమ్మ, డీలర్ షాపుకు వచ్చిన కార్డుదారులకు బియ్యం లేదని బియ్యం ఇవ్వకుండా పప్పు, ఉప్పులు ఇస్తున్నారని గ్రామస్తుల సమాచారంమేరకు ఎన్ఫోర్స్మెంట్ డీటీ రవికుమార్ షాప్ నెంబర్ 25ను తనిఖీ చేయగా నాలుగు క్వింటాళ్ల 30కేజీల బియ్యం అదనంగా ఉండడంతో డీలర్ మన్నెమ్మపై 6ఏ కేసునమోదుచేసి, షాప్‌సీజ్ చేసినట్లు తెలిపారు. డీలర్ షాపును తాత్కాలికంగా హాజీపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ డీలర్‌కు అప్పచెప్పినట్లు డీటీ తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

- సర్పంచ్ సి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి కంటివెలుగు వైద్య కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 18సంవత్సరాలు నిండిన వారు కంటిపరీక్షలు చేయిం చుకోవాలని వారు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ఆశకార్యకర్తలు వయోజనులందరినీ కంటి పరీక్షలు చేసుకునేందుకు అవగాహన కల్పించి వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకునే విధంగా చూడాలని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సి వెంకటరెడ్డితోపాటు ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిత, వార్డుసభ్యులు కే కృష్ణయ్య, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులను ఆదుకోవాలి

- మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

గురువారం అర్ధరాత్రి అకాల వర్షం వనగండ్లవాన భారీగా ఈ దురుగాలు రావడంతో మండలంలోని అన్ని గ్రామాల్లోని మామిడితోటలు విరిగిపడి నేలకొరిగి, మామిడికాయలు రాలిపోవడంతో మామిడి రైతులు భారీగా నష్టపోయారని ఈ విషయాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని శుక్రవారం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు డివిజన్ హార్టికల్చర్‌అధికారి లక్ష్మణ్‌నాయక్‌కు వినతిపత్రాన్ని ఇచ్చారు. అంతేకాకుండా కొల్లాపూర్ డివిజన్‌హార్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయకుల మామిడి తోటల యజమానులతో కలిసి మండలంలోని మామిడి తోటలను చూయించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి మామిడి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. హార్టికల్చర్ అధికారి వెంటనే స్పందించి మామిడి రైతులకు కలిగిన నష్టాన్ని అంచనా వేయించి ఉన్నతాధికారులకు పంపించి ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

- అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్

నవతెలంగాణ -కందనూలు

పట్టణంలోని ప్రభుత్వబాలికల జూనియర్‌కళాశాల, గీతాంజలి జూనియర్ కళాశాలలో శుక్రవారం జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ ఎస్ మోతీలాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను ఆయన పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షరాసే తీరును ఆయన గమనించారు. గదుల్లో చీకటి లేకుండా లైట్లను ఏర్పాటుచేసుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షాకేంద్రాల్లో ఎక్కడ ప్రశ్నపత్రాల బహిర్గత, మాస్కాపింగ్ జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయనతోపాటు ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ, పరీక్షల పర్యవేక్షణ అధికారి ప్రభాకర్ వర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఆకస్మికంగా పరీక్షా కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ -బిజినపల్లి

ఇంటర్మీడియట్ పరీక్ష ప్రశ్నపత్రాలను నిర్దేశించిన సమయానికే తెరవాలని, ప్రశ్నపత్రాలను తెరిసే సందర్భంలో సీల్ తీసేటప్పుడు తప్పని సరిగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్మెంటల్ అధికారులు తప్పనిసరిగా హాజరై సీసీ కెమెరాల సమక్షంలోనే ఓపెన్ చేయాలని కలెక్టర్ పి. ఉదయ్‌కు మార్ ఆదేశించారు. ప్రశ్నపత్రాల బహిర్గతంచేయడం, చూచిరాతకు ఆస్కారం లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనివాసపద్మావతి జూనియర్ కళాశాల, పాలెం శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలల్లో కొనసాగుతున్న ఇంటర్‌మొదటి సంవత్సరం పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. శుక్రవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలు జరుగుతుండగా కలెక్టర్ పర్యవేక్షించారు. నిఘా నేత్రాల ఏర్పాటు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. శ్రీనివాసపద్మావతి, శ్రీ వెంకటేశ్వర జూనియర్‌కళాశాల పాలెం పరీక్షాకేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల హాజరు వివరాలు, ఏర్పాటుచేసిన వసతులపై కలెక్టర్‌కి వివరించారు. శ్రీనివాస పద్మావతి పరీక్షాకేంద్రంలో 384విద్యార్థులకుగాను 371మంది హాజరు కాగా 13మంది గైర్హాజరైయ్యారు. అదేవిధంగా పాలెం శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 300మందిగాను 284మంది పరీక్షలకు హాజరు కాగా 16 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 31పరీక్షా కేంద్రాలలో ఇంటర్ మొదటి సంవత్స రం ఆంగ్లపరీక్షకు 6161మంది విద్యార్థులకు గాను 5804మంది విద్యార్థులు నేటి పరీక్షల హాజరయ్యారు. 357మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఇం టర్ నోడల్ అధికారి వెంకటరమణ కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్‌తోపాటు డీఐవీవో వెంకటరమణ, డీపీఆర్‌వో సీతారాం, హైదరాబాద్ ఇంటర్‌బోర్డు అధికారులు విశ్వేశ్వర్, సాగర్ షరీఫ్, ఫ్లయింగ్‌స్కాడ్ ప్రభాకర్‌వర్ధన్‌రెడ్డి, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆనంద్ గౌడ్, అనసూయ తదితరులు ఉన్నారు.



కార్మికుల పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్లు

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్

నవ తెలంగాణ -కందనూలు

ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికుల వేతనాల్లో కాంట్రాక్టర్లు భారీకోతలు పెడుతూ కార్మికు ల పొట్టలు కొడుతున్న చర్యలు తీసుకోవాల్సిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాంట్రాక్టర్ల కాసుల వేటలో సేద తీరుతూ చోద్యం చూస్తున్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పారిశుద్ధ్య సెక్యూరిటీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల కల్వకుర్తి, అచ్చంపేట, లింగాల, కొల్లాపూర్, ఉప్పునుంతల సామాజిక ఆరోగ్య కేంద్రాలలో శానిటరీ భద్రతా పేషంట్‌కేర్ నిర్వహణ టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యంగా టెండర్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభు త్వం జీవో నంబర్ 60 ప్రకారం కార్మికులకు రూ. 15600 వేతనం నిర్ణయించి ఇందులో నుంచి పీఎఫ్, ఈఎస్ఐ 3000పైగా కటింగ్స్‌పోను కార్మికుల ఖాతాల్లో 12093 రూపాయలు జమచేయాలని డీఎంఈ, వైద్యఆరోగ్యశాఖ కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీచేసిన అమలు చేయకుండా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ.11 వేలు, జిల్లా పరిధిలో ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లలో కేవలం రూ. 7500-9000 వరకు మాత్రమే చెల్లిస్తున్నారనిచెల్లిస్తున్నారన్నారు. టెండర్లు దక్కించుకొని దాదాపు ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కార్మికు లకు పీఎఫ్, ఈఎస్ఐ ఖాతా నెంబర్స్ ఇవ్వలేని దుస్థితి నెలకొన్నదన్నారు. వివిధ ఆస్పత్రిలో టెండర్ నిబంధనల ప్రకారం కార్మికుల సంఖ్యను తీసుకోకుండా తక్కువ మంది కార్మికులతో పనిభారం మోపుతూ అక్రమాలకు కాంట్రాక్టర్లు పాల్పడుతు న్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సిబ్బంది 90 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ అట్టడుగు వర్గాల కార్మికులే ఉన్నారని, కాంట్రాక్టర్లు అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి అక్రమాలకు పాల్పడుతున్న గుత్తేదారుల టెండర్లను రద్దుచేయాలని కార్మికులకు పూర్తిస్థాయిలో పెంచిన వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల కార్మికులు సాయమ్మ, అన్నపూర్ణ, రోహిణమ్మ, రేణుక, నాగమ్మ, చిన్నమ్మ, మల్లేశ్వరి, వై.రేణుక, శరత్ తదితరులు పాల్గొన్నారు.



శవ రాజకీయాలు చేయడం తగదు

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మన్ననూర్ గురుకుల పాఠశాల విద్యార్థిని నిఖిత మృతిని రాజకీయం చేయడం తగదని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం అచ్చంపేట క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన అచ్చంపేట బంద్ కార్యక్రమంలో తమప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేయడం చాలా విచారకరమని అన్నారు. విద్యార్థిని నిఖిత మరణ వార్త తెలిసిన వెంటనే కర్ణాటకలో ఉన్న తను వెంటనే వంకేశ్వరం గ్రామానికి వచ్చి విద్యార్థిని తల్లిదండ్రులను కలవడం జరిగిందని తెలిపారు. విద్యార్థినికి రీ పోస్టుమార్టం నిర్వహించి హత్య అని తేలినట్లయితే ఎవ్వరిని వదిలి పెట్టకుండా కఠినచర్యలు తీసుకోవాలని, అదేరోజు పౌరహక్కుల సంఘం నాయకులు లక్ష్మణ్ సమక్షంలోనే గురుకుల పాఠశాల సిబ్బందిని హెచ్చరిస్తూ స్థానిక సీఐ, ఎస్సై, డీఎస్పీలకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వడమే కాకుండా సెక్రటరీ రోనాల్డ్ రోస్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయించడం జరిగిందని వివరించారు. ఆ రోజే చెప్పిన విధంగా ఈ రోజు విద్యార్థినికి ఉస్మానియా ఆసు పత్రి వైద్య బృందంచే రీ పోస్టుమార్టం నిర్వహించడం తమ పాలనా చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఘటన జరిగిన రోజున గురుకులంలో ఉన్న విద్యార్థినులు భయభ్రాంతులకు గురై ఒకరకమైన అనిశ్చిత స్థితిలో ఉన్నప్పుడు తను అక్కడి మరల పోలీస్ సిబ్బందితో వెళ్తే విద్యార్థినులు ఇంకా భయభ్రాంతులకు గురవుతారనే ఆలోచనతోనే అక్కడికి నేరుగా వెళ్లలేదని దానిని రాజకీయం చేయడం వారి విజ్ఞతకే వదిలిస్తున్నామని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కార దిశగా ముందుకు పోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బలుస అరుణ, మాజీ మున్సిపల్ చైర్మన్ కే తులసీరాం, మైనార్టీ నాయకులు అమీనోద్దీన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్జాల రమేష్, సింగిల్ విండో చైర్మన్ నర్సయ్య యాదవ్, కౌన్సిలర్ రమేష్‌రావు, నాయకులు, కార్యకర్తలు రాజేశ్వర్‌రెడ్డి, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 20లోపు గురుకులాల ప్రవేశానికి దరఖాస్తులు

బిజినపల్లి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20వ తేదీ ఆఖరు తేదీకి ఉందని, ఎవరైతే అప్లయ్ చేసుకోలేదో వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని గురు కుల ఆర్‌సీవో కె.వనజ తెలిపారు. ప్రస్తుతం నాల్గోతరగతి చదువుతున్న వి ద్యార్థులు ఐదోతరగతిలో ప్రవేశంకోసం ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని, అందుకు గడువు పెంచినందున ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రవేశపరీక్ష వచ్చేనెల 23న ఉంటుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి తెలిపారు.

టీఎస్‌పీఎస్‌సీ అక్రమాలపై విచారణ చేపట్టాలి: బీఎస్పీ

నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో బస్టాండ్ కూడలిలోని శుక్రవారం బీఎస్పీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి అంతటి నాగన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటాన్ని సహించమని అన్నారు. నిరుద్యోగులకు మద్దతుగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆమరణ నిరాహారదీక్ష చేస్తుంటే, అక్రమంగా అరెస్టుచేసి హౌస్ అరెస్ట్ చేయడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమన్నారు.ప్రభుత్వానికి నిరుద్యోగులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే తక్షణమే టీఎస్‌పీఎస్‌సీ అక్రమాలపై సీబీఐ చేత విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్‌సీలో పని చేసే సాధారణ ఉద్యోగులు పేపర్స్ లీక్ చేస్తుంటే, అధికారులు చోద్యం చూడటానికే లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్నారా అనీ ప్రశ్నించారు. ప్రభుత్వంలో పారదర్శకత లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. ప్రభుత్వంలో పారదర్శకత రావాలంటే నిరుద్యోగ యువత రాబోయే ఎన్నికల్లో బహు జన సమాజ్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కో-శాధికారి కేశపాగా వెంకటేష్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షుడు కదిరేపాడు కృష్ణయ్య, పృథ్వీరాజ్, బీఎస్పీ నాయకులు కళ్యాణ్, మోహన్‌రెడ్డి, మహే ష్‌యాదవ్, ఆనంద్, శేఖర్, పరుశరామ్, మీదింటి సురేందర్, ప్రకాష్, లక్ష్మణ్, రాంచందర్, శివశంకర్, శివకృష్ణ, రాజ్, రాజశేఖర్, సాయిబాబు, రాములు పాల్గొన్నారు.



గిరిజనులందరికీ హక్కు పత్రాలివ్వాలి: గిరిజన సంఘం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్రంలో పోడుభూములను సాగుచేస్తున్న గిరిజనలందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలని జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలం పరిధిలోనిమారేడు మాన్‌దిన్నెలో గిరిజనులసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలనుంచి గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, దశాబ్దాల నుంచి గిరిజనలు సాగుచేస్తున్నారని, అదేభూమిని నమ్ముకొని కుటుంబాలు పోషించుకుంటు తమజీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా సాగుచేసుకుంటున్నా వారందరికీ హక్కు పత్రాలు హామీలు ఇవ్వడం తప్ప ప్రభుత్వాలు మారిన ప్రజా ప్రతినిధులు మారిన ఎవరూ వచ్చినా తమ హక్కుపత్రాలు ఇవ్వడం లేదని గిరిజనుల తమ బాధను వ్యక్తం చేస్తున్నారన్నారు. రెక్కాడితే గాని డొక్కనిండని గిరిజనులు ప్రభుత్వాలు పత్రిక ప్రకటనలు కాకుండా ఆచరణలో అమలుచేసి నిరూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో చాలా మంది భూములపై ఆధారపడి తమ జీవనం కొనసాగిస్తూ కుటుంబాలు పోషించుకుంటూ బ్రతుకు వేలాదిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల నాయకులు మహేష్, గుడ్డన్న, నాగ్యనాయక్ పాల్గొన్నారు.



సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- డీఈఓ గోవిందరాజులు



నవతెలంగాణ -కందనూలు

విజ్ఞానాన్ని అందించి బంగారు భవిష్యత్‌కు దారి చూపే పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వా మ్యం ఉంటే ఆ పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుందని డీఈవో గోవిందరాజులు అన్నారు. 18న నాగర్ కర్నూల్ జిల్లాలోని 825 పాఠశాలల్లో ఉపా ధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాన్ని విధిగా నిర్వహించాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుల స్పష్టమైన ఆదేశాలతో అన్నిపాఠశాలల ప్రధానో పా ధ్యాయులను ఆయన ఆదేశించారు. పాఠశాల యాజమాన్య కమిటీలో ఇప్పటి వరకు కొంతమంది తల్లిదండ్రులే భాగస్వామ్యులయ్యేవారని, ప్రభుత్వం తీసుకొచ్చిన శనివారం నిర్వహించే పీటీఎంలతో అందరు తల్లిదండ్రులను భాగస్వాములు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఆయాపాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచేలా ప్రధా నోపాధ్యాయులు కృషిచేయాల న్నారు. ఇందుకోసం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసీ)తోపాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశాలు (పీటీఎం) నిర్వహించాలని కోరారు.

నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలి

- సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్



నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని దేశిటీక్యాల గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరిందని వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ఏవో శ్రీనివాస్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 150మంది విద్యార్థులు చదువుతున్నారని, 1990 సంవత్సరంలో పాఠశాల భవనాన్ని నిర్మించారని ఇప్పుడు పూర్తిగా శిథిలా వస్థకు చేరి పైకప్పు నుంచి పెచ్చులు ఊడి పడుతున్నాయని దీంతో విద్యార్థులకు గాయాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే భయపడుతున్నారని తల్లిదండ్రులు భయంతో పంపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువును కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు వెం టనే స్పందించి ప్రస్తుతం ప్రాథమిక మరమ్మతుచేసి వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ శివరాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మినుముల పంపిణీ



నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలోనిఖానాపూర్ రైతు వేదిక వద్ద జాతీయ ఆహారభద్రత పథకం 2023 కింద వచ్చిన మినిములు వీబీన్ 8 అనే రకం విత్తనాలు రైతులకు ఖానాపూర్ సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ విత్తనాలు రైతుకు పూర్తిగా జీరో సబ్సిడీ కింద అందజేసినట్లు తెలిపారు. ఒక రైతుకు 0.20 ఎకరానికి ఒక ప్యాకెట్. ఒక ప్యాకెట్ 4 కేజీ లు ఉంటుంది. దీని ధర 428, సబ్సిడీ ధర 428, రైతుకు ఉచితంగా అందజేశారు. పంట కాలం 65 నుంచి 75రోజులు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సితార ఏఈవో పాల్గొన్నారు.

ఏవీఎన్ రెడ్డి విజయంపై స్వీట్ల పంపిణీ



నవతెలంగాణ - తిమ్మాజీపేట

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏబీఎన్ రెడ్డి గెలుపొందడంతో మండలంలో తపాస్ మండల శాఖ ఆధ్వర్యంలో స్వీట్లను పంపిణీ చేశారు. ఏవిఎన్ రెడ్డిని గెలిపించిన ఉపాధ్యాయులందరికీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ విజయోత్సవ సంబరాల్లో భాగంగా తిమ్మాజీపేట హైస్కూల్ కేజీబీవీ ఉర్దూ మీడియం ఎమ్మార్సీ కార్యాలయాల్లో మిఠాయిలు పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ తమపై ఉంచిన ఈ నమ్మకాన్ని నిలబెట్టుకొని టీచర్ల సమస్యల పరిష్కారానికి మరింత ఉధృతంగా పోరాడేందుకు ఈ విజయం ప్రేరణనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రఘుజంపుల, కో-శాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా బాధ్యులు సుధీర్, సంఘం బాధ్యులు సురేష్ సోమేశ్ తదితరులు ఉన్నారు.

అకాల వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న పంట

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలో వివిధ గ్రామాలలో అకాల వర్షానికి మొక్కజొన్న పంట మొత్తం నేలకొరిగింది బుధవారం సాయంత్రం చినుకులతో ప్రారంభమైన వర్షం భారీగా కురిసింది. రాళ్లచెరువు తండా గ్రామానికి చెందిన రైతు మన్యం తనకున్న రెండు ఎకరాల్లో మక్కా పంట వేశారు చివరి దశలో ఉన్న మొక్కజొన్న పంట మొత్తం రాత్రి కురిసిన వర్షానికి నేలకొరిగింది. ఎకరాకు రూ.80 వేల దాకా పెట్టుబడి పెట్టామని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.



నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
శనివారం 18 మార్చి 2023

ఉద్యోగ భద్రత కల్పించాలి



నవతెలంగాణ-ధరూర్

ఐకేపీ, వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలతోపాటు ఉద్యోగ భద్రత కల్పించి, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వీవోఏలా మూడు రోజుల పాటు జరుగుతున్న టోకెన్ సమ్మెలో భాగంగా రెండోరోజు జరిగిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం ఎన్నికల ముందు హామిలిచ్చి సంవత్సరాలు గడిచిన సమస్యలు పురస్క రించడంలో ప్రభుత్వం నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఐకేపీ, వీవోఏలకు ఉద్యోగ భద్రత లేదని, పెరుగుతున్న నిత్యవసరాల ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రత్యేక సెలవు దినాలు కేటాయిం చాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అలాగే అభయహస్తం మహిళా సంఘం లబ్దిదారుల అకౌంట్లో డబ్బులు జమచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌స్వామి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ, జిల్లా అధ్యక్షుడు డ్యామ్ అంజి, జిల్లా కార్యదర్శి రాధమ్మ, ఐకేపీ, వీవోఏలు ఉమా, అపర్ణ, సౌమ్య, తులసి, రాధమ్మ, సరస్వతి, తిమ్మప్ప, నాగరాజు, సత్తన్న, ప్రకాశం, శ్రీను పాల్గొన్నారు.

చిన్నపిల్లలను పనుల్లో పెట్టుకోవద్దు



నవ తెలంగాణ- ఊట్కూర్

చిన్నపిల్లలను పనులలో పెట్టుకోరాదని టచ్ సంస్థ సభ్యులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా టచ్‌సంస్థ సభ్యులు మాట్లాడుతూ.. చిన్నపిల్లలకు పనిలో పెట్టుకోవద్దని, పెళ్లిళ్లు చేయరాదని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న 1098కి ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి సుమారెడ్డితోపాటు ఉపాధికూలీలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ -ఉండవల్లి

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. ఇటిక్యాల మండలంలోని గురుకులపాఠశాల విద్యార్థులు మానపాడు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 117మందిగాను 114మంది హాజరైనట్లు పరీక్ష నిర్వహకులు పద్మావతమ్మ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు పోలీస్‌బందోబస్తు మధ్య అధికారులతో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం పరీక్ష సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు కొనసాగాయి. ఈ పరీక్షలు నిర్వాహకులు డిపార్ట్మెంట్ల అధికారి గోవర్ధన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీచేసిన ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం

నవతెలంగాణ- మల్దకల్

ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్‌లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం మొదటి సంవత్సరం ఆంగ్లం సబ్జెక్టుకు సంబంధించిన పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకుగాను మొత్తం 83మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 77మంది హాజరు కాగా 6మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెంట్ నరసింహులు, డిపార్ట్మెంటల్ అధికారి రాజేశ్వర్ తెలియజేశారు. పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే



నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని పెద్దజట్రంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవిందకుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మండల టీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కథలప్పతోపాటు తదితరులు పాల్గొన్నారు.

వస్తువులు కొనుగోలు చేయాలి: కమిషనర్

నవతెలంగాణ- తెలంగాణ నారాయణపేట టౌన్

పేట పట్టణ ప్రజల సౌకర్యార్థం కొత్త బస్టాండ్ ఎదురుగా ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ మార్కెట్ సముదాయంలో పండ్లు, పువ్వులు కూరగాయలు వివిధరకాల దినసరి వస్తువులు అందుబా టులో ఉంటాయని అక్కడనే కొనుగోలు చేయాలని పుర కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇకమీదట రోడ్డుకు ఇరువైపులా వ్యాపారస్తులు తమ యొక్క వ్యాపారాలను కొనసాగించరాదని ఇంటిగ్రేటెడ్ సముదాయ మార్కెట్లో వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. కాబట్టి ప్రజలు తమ నిత్యవసర వస్తువులను అక్కడే కొనుగోలు చేయాలని కమిషనర్ తెలిపారు. రోడ్డుకు ఇరువైపుల అమ్మిన, కొనిన వారికి చట్టప్రకారంగా తగు చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

నవతెలంగాణ -మాగనూర్

మండలంలోని నేరడగంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అంగన్వాడీ సెంటర్లలో ప్రీస్కూల్ మేళ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రాంకు ముఖ్యఅతిథులుగా సీడీపీవో సరోజిని హాజరైయ్యారు. ప్రీస్కూల్ మేళను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.. రెండు సంవత్సరాలు పైబడిన పిల్లలను కచ్చితంగా అంగన్వాడీ బడులకు పంపించాలన్నారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు స్వర్ణలత, రాజేశ్వరి, పద్మమ్మ, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రాములు, అంగన్వాడీ టీచర్స్ ఆశమ్మ ఆయేషా, సుశీల, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



పప్పు శనగలు కొనుగోలు చేయాలి

అలంపూర్: మండల పరిధిలోని క్యాతూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పప్పుశనగ కొనుగోలను అధికారులు వర్షాల కారణంతో మూడురోజులపాటు నిలిపివేశారు. మార్కెట్ వచ్చిన రైతుల పప్పుశనగను కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న, ఆ సంఘం నాయకులు మద్దిలేటి శుక్రవారం మార్కెట్‌లోని రైతులతో మాట్లాడివారి సమస్యలను తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతులను ప్రస్తుతం కొంత మంది రైతులు పంటను మార్కెట్‌కు తీసుకువచ్చారని, రైతులు వారు తెచ్చిన పంటను ఇంటికి తిరిగి తీసుకెళ్లడానికి ఇబ్బంది కలుగుతోందని, వారికి గన్ని బ్యాగులు ఇచ్చి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మరో మారు వర్షం కురిస్తే తమ పంట తడిచి నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. తక్షణం పప్పు శనగను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో రైతులు రామాంజనేయులు, వలిభాషా, జగన్మోహన్ రెడ్డి, విష్ణువ ర్ధన్ రెడ్డి, బలరాం, నరసింహులు ఉన్నారు.



సరిహద్దు చెక్‌పోస్టులను పటిష్టం చేసుకోవాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నవతెలంగాణ- నారాయణపేట టౌన్



2023 కర్ణాటక శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సరిహద్దు చెక్ పోస్టులను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేట కలెక్టర్ అన్నారు. శుక్రవారం గూగుల్ మెట్ ద్వారా కర్ణాటకలోని జిల్లా పేట జిల్లాల కలెక్టర్, ఎస్పీల ఇంటర్ స్టేట్‌బోర్డ్ సమావేశం వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో కలెక్టర్, ఎస్పీ పాల్గొన్నారు. యాదగిరి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఆర్. స్నేహ, జిల్లా ఎస్పీ సీబీ వేదమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల మధ్య చెక్‌పోస్టును ఏర్పాటు చేసి జిల్లాల పరిసరాలలో జరిగే మద్యం అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల గురించి, ఇంటర్‌స్టేట్ గ్యాంగ్స్ దొంగతనాల గురించి అక్రమంగా గుట్కా, రవాణా, పీడీఎస్ రైస్, ఇసుక మాఫియా, చైన్ స్నాచింగ్ అకట్టడంపై చర్చించారు. ఇంటర్ బోర్డు చెక్పోస్టులను పకడ్బందీగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించారు. త్వరలో కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు జరుగునున్న సందర్భంగా పేటలో బంగారం, చీరలు, కర్ణాటకకు అధిక మొత్తంలో రవాణా చేసినట్టు గుర్తిస్తే తమకు తెలుపాలని యాదగిరి జిల్లా కలెక్టర్ కోరారు. పేట జిల్లాకు కృష్ణ, జలాల్పూర్, కాన్‌కుర్తి, ఎక్లాస్‌పూర్ బోర్డర్ చెక్‌పోస్ట్ ఏర్పాటుపై జిల్లా పోలీసు అధికారులు చర్చించారు. కర్ణాటక యాదగిరిజిల్లా పేట జిల్లా అధికారులు సమన్వయంతో కలిసి పని చేసే అక్రమ రవాణా నియంత్రణకోసం మరింత పటిష్ట చర్యలు తీసుకోవాలని అవగాహనకు వచ్చారు. ఇంటర్ స్టేట్ బోర్డర్ అధికారులు సంయుక్తంగా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసుకుని సమాచారం మార్పిడి ఎప్పటికప్పుడు ఇచ్చిపుచ్చుకోవాలన్నారు. జిల్లాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న వాట్సాప్‌లో సమాచారం ఇవ్వాలని అధికారులకు తెలిపారు. పేట జిల్లా నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్ వెంకటేష్ ఆశయ సాధనకోసం పోరాడుదాం

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



మండలపరిధిలోని అప్పక్‌పల్లిలో శుక్రవారం సీహెచ్ వెంకటేష్ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ జిల్లా కార్యదర్శి సీ హెచ్ వెంకటేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత బి. నర్సింహులు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా వచ్చిన సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము మాట్లాడుతూ.. సీహెచ్ వెంకటేష్ సమాజ మార్పుకోసం కార్మిక కర్షక రాజ్యంకోసం మన ప్రాంతంలో కార్మికులను కూడగట్టుకుని వివిధ పోరాటాలు చేశారని కొనియాడారు. భవన ఇతర నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమబోర్డు ద్వారా గుర్తింపుకార్డులను చాలామంది కార్మికులకు ఇప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో తన సహచరిత శాంత, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కాశీనాథ్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ నాయకులు ప్రశాంత్, వెంకట్‌రాములు, బాలకృష్ణ, పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి సౌజన్య, అరుణ, ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏ. నరసింహ, పట్టణ నాయకులు కే.నారాయణ, సాదిక్, సలీం, లాలుప్రసాద్, ఏ. రాములు, దస్తప్ప, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు డి. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వీవోఏలను సీసీలుగా పదోన్నతులు కల్పించాలి

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్



వీవోఏలకు కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భీమేష్, ధర్పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మార్చి 16, 17, 18 తేదీలలో మూడు రోజులపాటు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీవోఏలా మూడురోజుల పాటు జరుగుతున్న టోకెన్ సమ్మెలో భాగంగా శుక్రవారం రెండోరోజు జరిగిన ధర్నాలో పాల్గొని ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తున్న వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాధారణ భీమాతోపాటు ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ సమ్మె 18 వ తేదీ వరకు సాగుతుందని తెలిపారు. ఈ సమ్మె తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాకేంద్రాలలో కొనసాగు తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మనది బంగారు తెలంగాణ ధనిక రాష్ట్రమంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని జీతాలు మాత్రం పెంచడం లేదన్నారు. ధనిక రాష్ట్రంలో అన్నమో రామచంద్రా అని బతుకులు వెళ్లదీస్తున్న కనికరం చూపించడం లేదన్నారు. వీవోఏలా సమస్యల పరి ష్కారం కోసం ఎల్లవేళలా సిఐటియు ముందుంటుందన్నారు. వివో ఏ లను సీసీలుగా గుర్తించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు సమ్మె నోటీసు ఇచ్చినను ప్రభుత్వం స్పందించకపోవడం ఆశ్చర్యకరమన్నారు. ఇకనైనా ప్రభుత్వం గుర్తించి వెంటనే 26 వేల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.

క్రీడా మైదానానికి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తాం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-నర్వ



మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకొరకు గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి క్రీడప్రాంగడానికి ఐదు ఎకరాల స్థలాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలలో పాల్గొని గెలుపొందిన టీంలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యాయామం అనేది మనిషికి ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపకంగా వ్యాయామం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో చిన్న పెద్ద తేడా లేకుండా గుండె జబ్బులు, ఇతర వ్యాధుల బారినపడి ఎందరో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. వ్యాయామంతోపాటు ఆటలాడుటకు అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అంబర్ టౌన్ షిప్ ప్లాట్‌లు అనుకూలం

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ -ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అంబర్ టౌన్ షిప్ ప్లాట్‌లు అనుకూలంగా ఉంటాయని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని హరిత హెూటల్ హాలులో జిల్లా లో మిగిలి పోయిన 54 రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అంబర్ టౌన్ షిప్ ప్లాట్ల బహిరంగ వేలం ప్రక్రియకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ వేలం 54 ప్లాట్ లకు సంబంధించి వేలం ను నిర్వహించగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 54 ప్లాట్ లు వేలం ద్వారా విక్రయించినట్లు తెలిపారు. ప్లాట్లు వేలంలో సొంతం చేసుకున్న వారికి కలెక్టర్ చేతుల మీదుగా ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీపీ ఓ శ్యాం సుందర్, సూపరింటెండెంట్ రాజు , గద్వాల తాహసీల్దార్ వెంకటేశ్వర్లు , అధికారులు, దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి ఘన స్వాగతం

ఉండవెల్లి: టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చల్ల వెంకట్రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎంపిక కావడంతో అలంపూర్ నియోజకవర్గం ప్రజలు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మొదటిసారిగా నియోజవర్గం రావడంతో అభిమానులు పూల మల్లేశాలుగా ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున స్థానికులు సుస్వాగతం పలుకుతూ స్వాగతించారు. జోగులాంబ బాల భీమేశ్వర స్వామి దర్శనానంతరం కర్నూల్ కి చేరుకున్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్

నవ తెలంగాణ- ధన్వాడ



కేసిఆర్ ప్రభుత్వానికి బర్తరఫ్ చేసి తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక పక్క తెలంగాణలో ముప్పై లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం జరగాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆమరణ నిరహార దీక్ష చేస్తుంటే మరో పక్క లిక్కర్ మాఫియా వందకోట్ల కుంభకోణంలో నిందితురాలైన కూతురిని కాపాడటం కోసం సీఎం కేసీఆర్ కుటుంబం ఢిల్లీ చుట్టూ తిరగడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమారుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత కోల్పోయిందని మండిపడ్డారు. గ్రూప్1 ప్రిలిమ్స్ ఫలితాల పరీక్షరద్దు చేయడం బీఎస్పీ సాధించిన విజయంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, జిల్లా ఇన్‌చార్జి వెంకటేష్‌ముదిరాజ్, మండల అధ్యక్షుడు రవియాదవ్, మైనార్టీ కన్వీనర్ సయ్యద్‌మహమూద్, కో-శాధికారి జడల బాల్‌రాజ్, మీడియా ఇన్‌చార్జి తిర్మలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ- మగనూర్

మండలంలోని గురురావులింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కిష్టయ్యగౌడ్, రమేష్, గోవిందు, భీమేష్, హెచ్ఎం బాల్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సీఐ

నవతెలంగాణ -మక్తల్



సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సీతయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచి తులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికి మించి వాడకూడదని సూచించారు.

రైతులకు అవగాహన సదస్సు



నవతెలంగాణ- మాగనూర్

మండల కేంద్రంలో శుక్రవారం రైతువేదికలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్‌సుధాకర్ వారి ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి జాన్‌సుధాకర్ రైతు సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. వరిలో అగ్గితెగులు, కాండం తొలిచేపురుగు నివారణ చర్యల గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా పంటమార్పిడి, పచ్చి రోట్టక్ ఎరువుల లాభాలు గురించి తెలియజేశారు. రైతు ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాల యజమానుల వద్ద ఎటువంటి సమాచారం తెలుసుకోకుండా తమ యొక్క గ్రామంలో ఉన్నటువంటి ఏఈవో దగ్గర లేదా ఎంఏవో వద్ద వ్యవసాయం గురించి తెలుసుకొని వారు చెప్పిన మందులను వాడి తమ యొక్క పంట దిగుబడిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరిత, రైతుబంధు కో-ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌రాజు, రైతులు పురుషోత్తంరెడ్డి, ఆంజనేయులు, ఆదినారాయణ, గడ్డం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏవీయన్ రెడ్డి విజయంపై సంబురాలు

నవ తెలంగాణ -మక్తల్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏవీఎన్‌రెడ్డి గెలుపొందడంతో స్థానిక పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో శుక్రవారం ఘనంగా విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్, బీజేపీ ప్రతినిధులు మా ట్లాడుతూ.. మహబూబ్‌నగర్- హైదరాబాద్ - రంగారె డ్డి జిల్లాల ఉపా ధ్యాయ ఎమ్మెల్సీగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బీజేపీ బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి గెలుపొందడం ఉపాధ్యాయుల విజయంగా అభివర్ణిం చారు. ఈ సందర్భంగా స్థానిక వివేకానంద చౌరస్తాలో టపాకాయలు పేల్చి ఒకరినొకరు స్వీట్లు తినుపించుకున్నారు. ఈ కా ర్యక్రమంలో తెలంగాణ ప్రాం త ఉపాధ్యాయ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు వి. భీమ్‌రెడ్డి, అధ్యక్షులు బి. రవీందర్, ప్రధాన కార్యదర్శి రాకేష్‌కుమార్, కో-శాధికారి రవీందర్‌రెడ్డి, నరేష్‌కుమార్, నర్సింహులు, సురేష్, తిరుమలరావు, కురుమయ్య, రాజ గోపాల్, లక్ష్మీనారా యణ, బాజాపా అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు డి.నరసింహరెడ్డి, ఎంపీటీసీ బలరాంరెడ్డి, చిట్యాల ఎంపీటీసీ రామలింగం, చందాపురం చంద్రశేఖర్, వంశీ, వినయ్, శరణ్, వినయ్ పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్టపానలో ఎమ్మెల్యే

నవతెలంగాణ- మల్దకల్

మండలంలోని పాల్వాయిలో శ్రీ సిద్ధిఆంజనేయ స్వామి ఆలయ పునప్రతిష్ట, ధ్వజస్తంభం, ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి హాజరైయ్యారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలో ధ్వజస్తంభం, ప్రతిష్టపానకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, సర్పంచ్ శివరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ ఆఫీసర్‌కు జింక అప్పగింత

నవ తెలంగాణ -ఊట్కూర్

కుక్కల దాడిలో గాయపడిన జింకకు గుర్తించి ఊట్కూర్‌లోని పశువుల ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి ఫారెస్ట్‌సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులుకి అప్పగించినట్లు వీఆర్ఏజేఏసీ జిల్లా చైర్మన్ రాజప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలలో తెలిపారు.

వేసవికి ముందే నీటి కొరత



నవతెలంగాణ -తాడూర్

మండలంలోని వేసవికి ముందే నీటికొరత 6, 7 వార్డులలో మిషన భగీరథ గ్రామపంచాయతీ ద్వారా వచ్చే నల్లనీరు రాక వారంరోజులు గడుస్తున్నా సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ పట్టించుకోవడంలేదని అవార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వాడుకోవడానికి నీరులేక వేరే ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితివచ్చిందని మహిళలు ఆరోపిస్తున్నారు. వంట చేయడానికి నీళ్ల లేక వాడుకోవడానికి చుక్క నీరులేదని మి షన్ భగీరథ నీళ్లబంద్ అయి వారంరోజులు గడుస్తుందని, గ్రామపంచా యతీ నల్లాల ద్వారా వచ్చేనీరు రావడంలేదని నవతెలంగాణతో వాపోయా రు. సమస్యను పరిష్కరించకుంటే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడి స్తామ ని మహిళలు, యువకులు హెచ్చరించారు.

మొబైల్ ఏటీఎం

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు ఏపీజీవీబీ వారి మొబైల్ ఏటీఎం నుంచి ప్రజలు డబ్బులను డ్రా చేసుకున్నారు. ఇలాంటి మొబైల్ ఏటీఎం ద్వారా డబ్బులు డ్రా చేసుకోవడం ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మిగతా బ్యాంకుల వారు కూడా ఇలాంటి మొబైల్ ఏటీఎంలను ప్రజల కోసం అందుబటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు.

